క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరణ

కామేపల్లి(కారేపల్లి): కామేపల్లి ఎంపీడీఓగా కె.విజయభాస్కర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన ఎస్‌కె.శిలాసాహెబ్ మధిర ఎంపీడీఓగా బదిలీపై వెళ్లగా.. అక్కడ ఎంపీడీఓగా పని చేసిన విజయభాస్కర్‌రెడ్డి కామేపల్లికి బదిలీపై వచ్చారు.

మాజీ మంత్రి పర్యటన

కూసుమంచి: మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం మండలంలోని పెరికసింగారం గ్రామంలో పర్యటించారు. గ్రామానికి చెందిన సండ్ర నరేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనంతరం ఇటీవల మృతిచెందిన జూకూరి శాంతమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు సాధు రమేష్‌రెడ్డి, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాల్‌రావు, రామసహాయం వెంకటరెడ్డి, ఎడవెల్లి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్ష

ఖమ్మం మామిళ్లగూడెం: దళిత బంధు అక్రమాలకు పాల్పడిన బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో చేపట్టిన దీక్ష శుక్రవారం రెండో రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో నాయకులు అంజయ్య, రాము, జనార్దన్, శ్రీనివాస్, మంగమ్మ, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, సునిత, లక్ష్మి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యా కమిషన్ ఏర్పాటు చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యా సామర్థ్యాల కోసం రాష్ట్రస్థాయిలో విద్యా కమిషన్ ఏర్పాటు చేయాలని బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షుడు వలస సుభాష్‌చంద్రబోస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఖమ్మంలో బాలల హక్కుల ప్రజావేదిక ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో బాలకార్మికులను పనుల్లో పెట్టుకుంటే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జ్ రాములు, రమేష్, రాజశేఖర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పండ్లు, బ్రెడ్లు పంపిణీ

నేలకొండపల్లి/ తిరుమలాయపాలెం: టీపీసీసీ సభ్యుడు రాయల నాగేశ్వరరావు పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం నేలకొండపల్లి మండలం ప్రభుత్వ ఆస్పత్రి, తిరుమలాయపాలెం పీహెచ్‌సీలో కాంగ్రెస్ నాయకులు రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో బచ్చోడు ఎంపీటీసీ పాప్యానాయక్, కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు, బొడ్డు బొందయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ, సైదిరెడ్డి, యాతాకుల శ్రీనాథ్, కృష్ణ, మోహన్, పత్తి నాగేశ్వరరావు, ఆశీర్వాదం, వేగినాటి రంగారావు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకం..



క్షీరాభిషేకం చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

ఖమ్మం వైద్యవిభాగం: కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తూ జీఓ జారీ చేసిన సీఎం కేసీఆర్ చిత్రపటానికి వైద్యారోగ్య శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు క్షీరాభిషేకం చేశారు. పాత డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఆవరణలో శుక్రవారం కేసీఆర్ చిత్రపటం సంబరాలు చేసుకున్నారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంట్రాక్ట్ ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్ అసోషియేషన్ రాష్ట్ర నాయకుడు వత్సవాయి రామారావు, కొండపర్తి నగేష్, జిల్లా నాయకులు జియావుద్దీన్, లింగమూర్తి, ప్రసాద్, రవి, అనిల్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం..

ఖమ్మం సహకారనగర్: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మహాలక్ష్మి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా నగరంలోని మదర్ థెరిస్సా ఆశ్రమంలో సండ్ర సేన ఆధ్వర్యంలో శుక్రవారం అల్పాహారం, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సండ్ర సేన సభ్యులు తాళ్ళూరి హన్మంతరావు, చాగంటి శ్రీకాంత్‌తో పాటు కనగాల కృష్ణ, గంగవరపు లక్ష్మీదయాకర్, పెసర చైతన్యరెడ్డి, పొన్నెకంటి రమేష్, శ్యామల శ్రీనివాసరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	పీఎస్–2
వినోద	విరూపాక్ష
సాయిరాం	రామబాణం
ఆదిత్య	ఉగ్రం
శ్రీనివాస	ఏజెంట్
సుందర్	విద్యార్థి

- ఖమ్మంవ్యవసాయం

కల్లాల్లోనే కష్టమంతా!

కొనుగోళ్లు కాక రైతుల కష్టాలు

- ఇంకా ప్రారంభం కాని కొనుగోలు కేంద్రాలు
- పంటలు కాపాడుకోలేక తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు, పాలకులు





కొత్తగూడెంలో మొక్కజొన్నలు ఆరబెడుతున్న రైతులు (ఇన్‌సెట్) కాపలా కాస్తున్న మహిళా రైతు

ఖమ్మంఅర్బన్: ప్రతి ఏడు రఘునాథపాలెం మండలంలోని వీవీపాలెం సహకార సంఘం ఆధ్వర్యంలో సంఘం పరిధిలోని గ్రామాలైన అల్లీపురం, కొత్తగూడెం తదితర ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల ద్వారా మొక్కజొన్న, ధాన్యం(వరి) పంటలను కొనుగోలు చేసేవారు. ఈ ఏడు పంట వచ్చి రోజులు గడిస్తున్నా.. అడపాదడపా వచ్చే అకాల వర్షాలతో కల్లాల్లోనే చేతికంది వచ్చిన పంట పాడవుతుంటే, దాన్ని కాపాడుకునేందుకు రైతులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. అయినా అధికారులకు తమకేమీ పట్టనట్లు ఈ ఏడు ఇంత వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. కేంద్రాలు లేకపోవడంతో పంట కల్లాలోనే కళ్లముందే పాడవుతోందని రైతులు వాపోతున్నారు. సంఘం చైర్మన్, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కూరాకుల నాగభూషణం ప్రాతినిధ్యం వహిస్తున్న సంఘం పరిధిలోనే ఇంత వరకు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంలో జాప్యంపై రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తెరిచేదెన్నడు, కొనేదెప్పుడు..?

కొనుగోలు కేంద్రాలు తెరిచేదెన్నడో, పంట కోనేదెప్పుడో అంటూ రోజు ఆశగా ఎదురు చూడాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు. గతంలో జిల్లాలోనే అత్యధికంగా పంట కొనుగోళ్లు చేసిన సెంటర్‌గా అల్లీపురం నిలిచిందని, ఈ దఫా ప్రారంభానికి జాప్యం ఎంటో తమకు అంతు పట్టడం లేదని రైతులు చెపుతున్నారు. వచ్చిన పంటను అమ్మడానికి కేంద్రం లేక బయట మార్కెట్‌లో గిట్టుబాటు కాక కల్లాలోనే రోజు పంటను ఆరబెట్టడం, సాయంత్రానికి కుప్పలు చేసి పట్టాలు కప్పడం ఇదే మా పని అధికారులు, ప్రజాప్రతినిధుల తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సకాలంలో పంట కొనుగోళ్లు చేపట్టి అన్నదాతలకు అండగా నిలవాలని పలువురు కోరుతున్నారు.

కేంద్రం ఏర్పాటు చేయాలి..



ఆరుగాలం కష్టపడి సాగుచేసి పండించిన పంటను అమ్మడం కూడా కష్టంగా మారింది. రోజు కల్లంలో అరబెట్టి, సాయంత్రానికి కుప్ప చేయడం, బస్తాల్లో నింపడం ఇదే పరిపాటిగా మారింది. కేంద్రం ప్రారంభం కోసం ఎదురు చూస్తున్నాం. తక్షణమే కేంద్రాల ద్వారా మద్దతు ధరకు కొని రైతులను ఆదుకోవాలి.

– సంక్రాంతి ప్రసాద్, రైతు, అల్లీపురం

నరకయాతన పడుతున్నాం..



రోజు అకాశం వైపు చూస్తే బిక్కు బిక్కు అంటూ గడపాల్సి వస్తోంది. పంట కోసి పొలంలో కుప్పలు పోసి అమ్మేందుకు కొనుగోలు కేంద్రం కోసం ఎదురు చూస్తున్నాం. అసలే వానలతో నరకయాతన, మరో వైపు కొనే వారు లేక నానా అవస్థలు పడుతున్నాం. పంటలు పాడవకముందే కేంద్రం ఏర్పాటు చేసి కొనాలి.

– ముప్పారపు సైదులు, రైతు, అల్లీపురం

దేశానికే ఆదర్శం తెలంగాణ



సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరిప్రియ

కామేపల్లి(కారేపల్లి): తెలంగాణ అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న నేపథ్యాన బంగారు తెలంగాణగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలని కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు అందరూ అండగా నిలవాలని ఇల్లెందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ కోరారు. మండలంలోని ముచ్చర్లలో శుక్రవారం జరిగిన బీఆర్‌ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఆమె మాట్లాడారు. సంక్షేమం, అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని తెలిపారు. ఈమేరకు పథకాలను ప్రజలకు వివరిస్తూ సీఎంను మూడోసారి సీఎంగా చూసేందుకు అందరూ కృషి చేయాలని చెప్పారు. తొలుత ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు హనుమంతరావు, ఎంపీపీ బానోతు సునీత, నాయకులు ఎ.అచ్చయ్య, అజ్మీరా విజయలక్ష్మి, చిదంబరరావు, లూసి, కీసర మంజుల, ఎం.నరసింహారావు, ఎం.దుర్గాజ్యోతి, కేలోతు భాస్కర్, ఎం.శ్రీనివాసరావు, విష్ణువర్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 11 కేవీ వైఎస్‌ఆర్ నగర్ ఫీడర్ పరిధిలోని విద్యుత్ లైన్ మరమ్మతుల దృష్ట్యా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని అర్బన్ ఏఈ అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఫీడర్ పరిధిలోని వైఎస్‌ఆర్ కాలనీ, రెడ్‌హిల్స్ కాలనీ, క్రషర్ మిల్లు ఏరియా, బొమ్మ కాలేజీ ఏరియా తదితర ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.

‘కంటి వెలుగు’ ప్రారంభం

నేలకొండపల్లి: మండలంలోని గువ్వలగూడెంలో శుక్రవారం కంటి వెలుగు కేంద్రాన్ని సర్పంచ్ వంగూరి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా బోదులబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్.గీత మాట్లాడుతూ.. అంధత్వ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వ సమితి కన్వీనర్ సతీష్, ఉప సర్పంచ్ కందుల వెంకటేశ్వర్లు, కంటి వెలుగు వైద్యాధికారి రాధాకృష్ణ, పీహెచ్‌ఎన్ కె.వాణి, ఎంపీటీసీ వంగూరి ఉష, ఏఎస్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల రాస్తారోకో

ఖమ్మంరూరల్: మండలంలోని తల్లంపాడులో ఇటీవల బీఆర్‌ఎస్ నాయకులు ఏర్పాటుచేసిన ఏకలవ్య విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు శుక్రవారం రాత్రి కూల్చివేశారు. దీంతో బీఆర్‌ఎస్ నాయకులు రాత్రి ఖమ్మం – సూర్యాపేట ప్రధాన రహదారిపై రాస్తారోకోకు దిగారు. విగ్రహం కూల్చిన వారిని పోలీసులు వెంటనే గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలని కోరారు.

రోడ్డు ప్రమాదంపై కేసు నమోదు

రఘునాథపాలెం: మండలంలోని ఖమ్మం–ఇల్లెందు ప్రధాన రోడ్డులో కేసీఆర్ కాలనీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం అర్బన్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదైంది. ఖమ్మం ఖానాపురం హవేలికి చెందిన బైరు ఉపేందర్, వెన్నెబోయిన గోపాలరావు గత నెల 30న ఇల్లెందు వైపు నుంచి ఖమ్మం వస్తున్నారు. వీరిని ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు కాగా ఆస్పత్రిలో చేర్పించారు. బాధితుడు శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

రేపు మెగా వైద్య శిబిరం

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం వైరా రోడ్‌లోని శ్రీవినాయక సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ మదన్‌మోహన్ తెలిపారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నరాల బలహీనత, పైల్స్ వంటి తదితర పరీక్షలు నిర్వహించబనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నేషనల్ మార్కెటింగ్ మేనేజర్లు రవి, ఎస్. కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై శిక్షణా కార్యక్రమం



శిక్షణ ఇస్తున్న వైద్య నిపుణులు

ఖమ్మంక్రైం: గుండె పనితీరు సరిగా లేనప్పుడు చేసే సీపీఆర్ విధానంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి తెలిపారు. శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యానపోలీస్ అధికారులతో పాటు హోంగార్డ్స్ సిబ్బందికి సీపీఆర్ విధానంపై వైద్య నిపుణులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. సీపీఆర్ ద్వారా వ్యక్తికి పునరుజ్జీవనం కలిగించవచ్చన్నారు.

7న సత్తుపల్లిలో మినీ మహానాడు

ఖమ్మంఅర్బన్: దివంగత సీఎం ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా సత్తుపల్లిలోని మాధురి ఫంక్షన్ హాల్‌లో ఈనెల 7న తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు కూరపాటి వెంకటేశ్వర్లు, ఖమ్మం నగర్ కోఆర్డినేటర్ వడ్డె విజయ్ తెలిపారు. ఈసందర్భంగా సత్తుపల్లిలో ర్యాలీ నిర్వహించి, మినీ మహానాడు వేదిక వద్ద జెండా ఆవిష్కరణ చేయనున్నట్లు పేర్కొన్నారు. టీడీపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తదితరులు హాజరయ్యే ఈ సభలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

రెడ్డికుంట చెరువు పరిశీలన

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడు రెడ్డికుంట అలుగు నుంచి పారుతున్న నీటితో రైతులు రహదారి లేక ఇబ్బందులు పడుతుండడంతో శుక్రవారం ఇరిగేషన్ డీఈ బాణాల రమేష్‌రెడ్డి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అలుగు అవతల భూములు సాగుచేస్తున్న రైతుల ఇబ్బందుల దృష్ట్యా బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి ప్రభుత్వానికి పంపనున్నట్లు డీఈ తెలిపారు.

ఇండోర్ బాస్కెట్ బాల్ సమ్మర్ కోచింగ్ ప్రారంభం

ఖమ్మంస్పోర్ట్స్: నగరంలోని పెవిలియన్ మైదానంలో బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఇండోర్ బాస్కెట్ బాల్ సమ్మర్ కోచింగ్‌ను సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను ఆయన పరిచయం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాలెపు విజయ, బుడిగం శ్రీనివాసరావు, రాపర్తి శరత్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

కూసుమంచి: మండలంలోని ఆయా గ్రామాల్లో శుక్రవారం సైబర్ నేరాలపై కూసుమంచి పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రామలింగారెడ్డి మాట్లాడుతూ.. ఉచితాలు, రెట్టింపు నగదు ఇస్తామంటూ వచ్చే మెసేజ్‌లను నమ్మొద్దని, సైబర్ మోసాలకు లోనైతే డయల్ 1930కి కాల్ చేయాలన్నారు. గ్రామంలో యువకులు ఇతరులకు అవగాహన కల్పించడంతో పాటు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే కందాల సుడిగాలి పర్యటన



కూసుమంచి: చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

నేలకొండపల్లి/ఖమ్మంరూరల్/తిరుమలాయపాలెం/కూసుమంచి: మండలాల్లోని వివిధ గ్రామాల్లో పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. నేలకొండపల్లి మండలం పైనంపల్లిలో ఎర్రా వెంకటసత్యనారాయణ గృహప్రవేశంలో పాల్గొని మంగ్రాజుపల్లిలో అనారోగ్యంతో బాధపడుతున్న చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, కాంగ్రెస్ నాయకుడు తోళ్ల బుచ్చాలును పరామర్శించారు. ఆయన వెంట జిల్లా ప్రజా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ వజ్జా రమ్య, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివారావు, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఖమ్మం రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో 59వ జీఓ ప్రకారం 11 మంది లబ్ధిదారులకు మంజూరైన ఇళ్ల పట్టాలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను 61 మందికి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను 12 మంది లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమ, జెడ్పీటీసీ ఎ.వరప్రసాద్, తహసీల్దార్ టి.సుమ, ఎంపీడీఓ అశోక్, సుడా డైరెక్టర్ గూడా సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా తిరుమలాయపాలెం మండల పరిషత్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను 57 మందికి అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లయ్య, ఎంపీడీఓ జయరాం, ఎంపీపీ మంగీలాల్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. అలాగే కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను 62 మందికి, సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు 20 మందికి అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనాలి

తిరుమలాయపాలెం: అకాల వర్షాలతో తడిసిన ధాన్యం, మొక్కజొన్న పంటలను ప్రభుత్వమే కొనాలని సీపీఎం మండల కార్యదర్శి శ్రీను డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం మండల కమిటీ బృందం సభ్యులు మండలంలోని కాకరవాయిలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల ఇబ్బందులను తెలుసుకుని మాట్లాడారు. ప్రభుత్వం మిల్లర్లు తరుగు తీసుకోకుండా చూడడంతో పాటు దెబ్బతిన్న మొక్కజొన్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు నర్సయ్య, కొత్తపల్లి వెంకన్న, గుండాల వెంకన్న, చారి, మధు, సురేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌ఓలను అడ్డుకుంటాం

ఖమ్మంమయూరిసెంటర్: పదో తరగతి ఫలితాలు రాకముందే కార్పొరేట్ కళాశాలల యాజమాన్యం పీఆర్‌ఓలతో ఇంటర్ అడ్మిషన్ల కోసం విద్యార్థులు, వారి తల్లిదండ్రులను మోసం చేసి చేర్పించుకునేందుకు పూనుకున్నారని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికాల రామకృష్ణ అన్నారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పీఆర్‌ఓల కమీషన్లను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచే వసూలు చేస్తూ మోసగిస్తున్న కళాశాలల ఆగడాలను అడ్డుకుంటామన్నారు. ఈ సమావేశంలో సంఘ నాయకులు సతీష్, శశి, నరసింహారావు, వెంకటేష్, గోపి, విజయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భరోసా యాత్రకు జనసేన మద్దతు

ఖమ్మం మామిళ్లగూడెం: ఓయూ జేఏసీ చేపట్టిన విద్యార్థి నిరుద్యోగ భరోసా బస్సు యాత్ర శుక్రవారం ఖమ్మం పీజీ కళాశాలకు చేరుకుంది. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ కోఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ వారిని కలిసి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేపర్ లీకేజీ కారణంగా ఆర్థికంగా నష్టపోయిన విద్యార్థులకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మతాల పేరుతో రెచ్చగొట్టడం సరికాదు

ఖమ్మంమయూరిసెంటర్: ప్రధాని మోదీ కుల, మతాల పేరుతో రెచ్చగొట్టడం సరికాదని తన్జీమ్ ఏ ఇన్సాఫ్ కార్యదర్శి మహమ్మద్ సలాం అన్నారు. శుక్రవారం స్థానిక రేవతి సెంటర్‌లో సంఘం ఆధ్వర్యంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దల్ లాంటి సంస్థలను బ్యాన్ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. కర్ణాటక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముస్లింల రిజర్వేషన్లు, మైనార్టీ విద్యార్థుల ఉపకార వేతనాలకు కోత విధిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు ఎస్‌కె.సైదా, ఎండి.రహమాన్ తదిరులు పాల్గొన్నారు.

‘బొమ్మ’లో క్రీడోత్సవాలు..



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చైర్మన్ రాజేశ్వరరావు

ఖమ్మంఅర్బన్: జాతీయ ఫెస్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా బొమ్మ కాలేజీలో క్రీడా పోటీలను కళాశాల చైర్మన్ బొమ్మరాజేశ్వరరావు ప్రారంభించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో అవసరమన్నారు. ఈ సందర్భంగా క్రికెట్, వాలీబాల్, కబడ్డీ పోటీలతో పాటు క్రీడా ప్రతిభ విన్యాసాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సత్యప్రసాద్, సెక్రటరీ ఉదారు శ్రీధర్, డైరెక్టర్ మాధవి, ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, వివిధ విభాగాలు హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

‘కవిత’లో..

ఖమ్మం సహకారనగర్/ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన కవిత డిగ్రీ, పీజీ కళాశాల క్రీడా వార్షికోత్సవాన్ని ఖమ్మం ఏసీపీ పీ.వీ.గణేష్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి సత్ప్రవర్తతో నడుచుకున్నప్పుడే సమాజంలో ఆదర్శవంతంగా వెలుగొందుతారని చెప్పారు. అనంతరం ఖమ్మం అర్బన్ సీఐ శ్రీహరి, కళాశాల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్, ప్రిన్సిపాల్లు డాక్టర్ సీహెచ్.రాధాకృష్ణ, డాక్టర్ రోజరాని, కోశాధికారి బుచ్చిరామయ్యలు పాల్గొని క్రీడా పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ఇన్ఫినైట్‌కు 10 మంది ఎంపిక

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ఎస్‌బీఐటీ కళాశాలలో ఇన్ఫినైట్ కంప్యూటర్ సొల్యూషన్స్ కంపెనీ నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ డ్రైవ్‌లో తమ కళాశాల విద్యార్థులు 10 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థులను అభినందించి మాట్లాడారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జి.ధాత్రి, అకాడమిక్ డైరెక్టర్లు శివప్రసాద్, ప్రవీణ్‌కుమార్, సుభాష్‌చందర్, రవీంద్రబాబు, ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, టీపీఓలు సవిత, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

‘ప్రియదర్శిని’ విద్యార్థినుల ప్రతిభ

ఖమ్మంరూరల్: మండలంలోని పెదతండాలో గల ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో హైదరాబాద్‌కు చెందిన అస్ట్యూల్, ఇన్మోవిడ్ కంపెనీలు నిర్వహించిన క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో తమ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కె.నవీన్ మాట్లాడుతూ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణా శిబిరాలు విద్యార్థినులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, హెచ్‌ఓడీలు తదితరులు పాల్గొన్నారు.

మార్క్సిజం అజేయం..



నివాళులర్పిస్తున్న ప్రజాపంథా నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: మార్క్సిజం అజేయమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకుడు పాలడుకు భాస్కర్, సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రామయ్య, ఆవుల అశోక్ అన్నారు. కారల్ మార్క్స్ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక సుదరయ్య భవనంలో సీపీఎం నాయకులు, రామనరసయ్య విజ్ఞానకేంద్రంలో ప్రజా పంథా నాయకులు కారల్ మార్క్స్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించాక మాట్లాడారు. శ్రమ దోపిడీని రద్దు చేయడం ద్వారానే కార్మిక, శ్రామిక వర్గాలకు విముక్తి కలుగుతుందని విశ్లేషించిన మహనీయుడు మార్క్స్ అన్నారు. కార్పొరేట్ శక్తులకు దేశ సహజ సంపదలను దోచిపెడుతున్న పాలకులకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాపంథా నగర సహాయ కార్యదర్శి చందు, నాయకులు వై.విక్రమ్, యర్రా శ్రీనివాసరావు, బండారు రమేష్, మెరుగు సత్యనారాయణ, కె.శ్రీను, భూషణం, లక్ష్మణ్, అంబేడ్కర్ తదితరులు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాడుదాం



రఘునాథపాలెం: కామంచికల్‌లో జెండా ఎగురవేసి మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఖమ్మంమయూరిసెంటర్/రఘునాథపాలెం/ఖమ్మం వైద్య విభాగం: కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాడుదామని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు షేక్ సుభాహాన్, సీఐటీయూ ఖమ్మం జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం రఘునాథపాలెం మండలంలోని గణేశ్వరం, కామంచికల్, ఖమ్మంలో ప్రభుత్వ ఆస్పత్రి వద్ద సీఐటీయూ ఖమ్మం టూటౌన్ కమిటీ ఆధ్వర్యంలో మేడే సందర్భంగా ఐఎఫ్‌టీయూ జెండాను సంఘం జిల్లా నాయకుడు గుగులోతు పటేల్, సీఐటీయూ జెండాను వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. దేశంలో ఉన్న సంఘటిత, అసంఘటిత కార్మికుల పక్షాన నోరు మెదపని బూర్జువా పార్టీలు మేడే జెండాలను ఎగరేయడం విడ్డూరంగా ఉందని ఇకనైనా కార్మికుల పక్షాన పోరాటాలకు కలిసి రావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల ప్రభుత్వంగా మారిందని, తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని విమర్శించారు. లేబర్ ఆఫీస్‌లో పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లను వెంటనే పరిష్కారం చేయాలని లేని పక్షంలో దశల వారి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. కాగా రఘునాథపాలెం మండలంలో వ్యవసాయ కార్మిక సంఘం రఘునాథపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రతాపనేని వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎర్ర శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకంలో రోజు కూలి రూ.600 ఇవ్వాలని, 200 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేయడంతో పాటు ఉపాధి పని ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ సర్పంచ్ మేదరమెట్ల వెంకటరమణకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఖమ్మం డివిజన్ నాయకుడు పాముల మోహన్‌రావు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు పరకాల లక్ష్మి, నాయకులు వై.విక్రమ్, బోడపట్ల సుదర్శన్, కాంపాటి వెంకన్న, ఉపేంద్ర, నాగరాజు, వెంకటరమణ, సందీప్, కె.హనుమంతరావు, బాబు, జె.రెడ్డి, ఉమా, ప్రసాదు, పరమయ్య తదితరులు పాల్గొనగా కామంచికల్ గ్రామంలో వినతి అందించిన వారిలో గ్రామ అధ్యక్షురాలు కుమ్మరి నాగమణి, ఉండేటి వెంకటలక్ష్మి ,సర్వర్ మియా, వెంకటనరసయ్య, రామంజి, పద్మ, వెంకటమ్మ, రాజ్యం , పోస్ట్ నాగమణి, తదితరులు ఉన్నారు.